క్లుప్తంగా

ఇంటర్ అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోండి

ఆదోని సెంట్రల్: ఇంటర్మీడియెట్ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. ఇంకా ఎవరైనా వెనుకబడిన విద్యార్థులు ఉంటే అడ్మిషన్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ బాలికల కళాశాల ప్రిన్సిపాల్ వి.సంజన్న శుక్రవారం తెలిపారు. కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, హెచ్ఈసీ, సీఈసీ గ్రూపులు ఉన్నాయన్నారు. ఒక్కో గ్రూపులో 88 మంది విద్యార్థులను చేర్చుకుంటున్నట్లు తెలిపారు. తెలుగు, ఇంగ్లిష్ మాధ్యమంలో విద్యాబోధన కొనసాగుతుందని చెప్పారు. ఇంటర్ సప్లిమెంటరీ రిజల్ట్స్ వచ్చిన తర్వాత ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు వసతి గృహాల్లో ఉండి చదువుకునే వెసులుబాటు కూడా ఉందన్నారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందాం



మొక్కను నాటిన గ్రీనరీ క్లబ్ సభ్యులు

ఆదోని అర్బన్: పట్టణ ప్రజలు ఇళ్ల ముందు, ఖాళీ స్థలాల్లో మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని గ్రీనరీ క్లబ్ సభ్యులు శ్రీధర్, లలిత, హరిత, కోమల, వినీత, విరుపాక్షిరెడ్డి, ఉమాకోటేశ్వరి పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రీనరీ డెవలప్‌మెంట్ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఎస్‌కేడీ కాలనీలో 150 మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వర్షాలు సకాలంలో కురవాలంటే మొక్కలను పెంచాలన్నారు. కాలుష్యాన్ని పారద్రోలాలంటే మొక్కల పెంపకం చేపట్టాలన్నారు. అనంతరం మొక్కలను నాటారు. అలాగే ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు.

ఎమ్మెల్యేను కలిసిన మున్సిపల్ కమిషనర్



ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్‌రెడ్డిని కలిసిన మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి

ఎమ్మిగనూరుటౌన్: ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎన్నికైన బీవీ జయనాగేశ్వర్ రెడ్డిని ఆయన నివాసంలో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పట్టణ అభివృద్ధి తదితర అంశాలపై ఇరువురు చర్చించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు



108వాహనంలో తరలిస్తున్న దృశ్యం

కోడుమూరు రూరల్: కోడుమూరు నుంచి కర్నూలు వెళ్లే దారిలో శుక్రవారం రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. వివరాయి.. కోడుమూరుకు చెందిన తిమ్మన్న ద్విచక్రవాహనంపై కర్నూలుకు వెళ్లి తిరిగి వస్తుండగా కొత్తూరు వద్ద ముందు వెళ్తున్న మరో ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో తిమ్మన్న తలకు తీవ్ర గాయమైంది. మరో ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. తిమ్మన్నను 108 వాహనంలో చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ మేరకు కోడుమూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎమ్మెల్యేకు అభినందనల వెల్లువ



ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డిని శాలువా పూలమాలలు వేసి సన్మానిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కోసిగి: మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి నాల్గవసారి విజయం సాధించడంతో నియోజకవర్గంలోని ఆయా గ్రామాల నుంచి కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చి అభినందనలు తెలుపుతున్నారు. శుక్రవారం కోసిగి మండలం నుంచి అగసనూరు, కందుకూరు, కామన్‌దొడ్డి, డి.బెళగల్, ఆర్లబండ, మూగలదొడ్డి, కోసిగి గ్రామాల నుంచి నాయకులు ఎమ్మెల్యే స్వగ్రామానికి చేరుకుని వై.బాలనాగిరెడ్డిని కలిసి శాలువా, పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. తన గెలుపునకు కృషి చేసిన, ఓట్లు వేసి గెలిపించిన ప్రతి కార్యకర్తకు, ప్రజలకు, అభిమానులు, నాయకులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి తమ వంతుగా అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బెట్టన గౌడ, కామన్‌దొడ్డి నరసింహులు గౌడ, సోమేష్, రమేష్, పరుశురామ్ తదితర గ్రామాల నాయకులు ఉన్నారు.

అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం

మంత్రాలయం: నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు అధైర్య పడవద్దని, అండగా ఉంటానని ఎమ్మెల్యే వై.బాలనాగి రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ మేరకు శుక్రవారం మంత్రాలయం మండలం రాంపురం గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నియోజవర్గంలోని కౌతాళం, పెద్దకడబూరు, మంత్రాలయం, కోసిగి మండలాల్లోని వివిధ గ్రామాల్లో తనకు ఓట్లు వేసి గెలిపించిన ప్రతిఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమేనన్నారు. గతంలో ఎన్నో పోరాటాలు చేశామని, ఇప్పుడు కూడా నాయకులు, కార్యకర్తల అండతో ధైర్యంగా ముందుకు వెళ్లాలని కోరారు. ఎప్పుడైనా, ఎక్కడైనా కార్యకర్తలకు ఇబ్బందులు వస్తే తనకు లేదా తన కుటుంబసభ్యులు వై.సీతారామిరెడ్డి, వై.ప్రదీప్ రెడ్డి, వై.ధరణీధర్ రెడ్డి, మురళీమోహన్ రెడ్డిలకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరం



బహుమతులు అందుకున్న విద్యార్థులు

నందవరం: విద్యార్థులు పుస్తకాలు చదవడం ద్వారా జ్ఞానం పెంపొందించుకోవాలని గ్రంథాలయ శాఖ అధికారి వై.శివరామప్రసాద్ సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రంథాలయంలో లైబ్రేరియన్ ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు వేడుకలు నిర్వహించారు. విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు (సర్టిఫికెట్లు) అందజేశారు. ఈ సందర్భంగా వ్యక్తలు మాట్లాడుతూ.. గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పుస్తక పఠనం ద్వారా జ్ఞానం, గ్రంథాలయాల ద్వారా విజ్ఞానం పెంపొందుతుందని వివరించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు, బహుమతులు అందజేశారు. సచివాలయ ఉద్యోగులు, ఆశా వర్కర్లు రామలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

పాడి సంరక్షణపై అవగాహన

ఆలూరు: పాడి పశువులకు సీజనల్ వ్యాధులు సోకకుండా టీకాలు వేయించేలా రైతులకు అవగాహన కల్పించాలని ఆలూరు పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ విక్టర్ బాబు ఆ శాఖ సచివాలయ అధికారులను ఆదేశించారు. స్థానిక ఏడీఏ కార్యాలయ ఆవరణలో శుక్రవారం పశువులకు హెచ్ఎస్, బీక్యూ టీకాలను వేశారు. వర్షాల కారణంగా పశువులు, మేకలు, గొర్రెలు, గేదెలు జబ్బుల బారిన పడే అవకాశం ఉందని, వ్యాధుల నివారణకు పాడిరైతులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వ్యాధుల నివారణకు టీకాలు వేయించాలని సూచించారు. పచ్చిక బైళ్లలో నిలిచిన వర్షపు నీటిని పశువులకు తాపరాదన్నారు. అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, సిబ్బంది బాషా తదితరులు ఉన్నారు.

పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

కోసిగి: పాఠశాల తెరువక ముందే విద్యాశాఖ నిబంధనలు ఉల్లంఘిస్తూ ముందస్తు అడ్మిషన్లు చేసుకుంటూ అధిక ఫీజు వసూలు చేస్తున్న మౌంట్ కార్మెల్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వీరేష్, మండల కార్యదర్శి అంజి కోరారు. శుక్రవారం పాఠశాల ఎదుట ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఎంఈఓ-2 నాగేశప్పకు సమాచారం ఇవ్వడంతో ఆయన పాఠశాలకు చేరుకుని ప్రిన్సిపాల్ జాన్సన్‌ను విచారించారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ.. ఎల్‌కేజీ నుంచి మొదలుకుని బడిలో చేరే విద్యార్థులకు అడ్మిషను ఫీజు రూ.2 వేలు, స్కూల్ ఫీజు రూ.10 వేలు, స్కూల్ పేరిట ముద్రించిన పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్, బస్సు చార్జీలు, ఫంక్షన్స్ అనేక రకాలుగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. విద్యాశాఖ నిబంధనల ప్రకారం పాఠశాలను నిర్వహించాలని లేనిపక్షంలో జిల్లా విద్యాధికారికి ఫిర్యాదు చేస్తామని ఎంఈఓ హెచ్చరించారు. ఆ విద్యార్థి సంఘం నాయకులు మల్లికార్జున, గురుస్వామి, నరసింహులు, ఆనంద్ తదితరులు ఉన్నారు.

వర్షానికి కూలిన మట్టి మిద్దె



వెల్దుర్తిలోని రైల్వేస్టేషన్ రోడ్‌లో కూలిన మిద్దెను చూపుతున్న షబానా

వెల్దుర్తి(కృష్ణగిరి): మండల వ్యాప్తంగా మూడు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షానికి వెల్దుర్తి పట్టణంలోని రైల్వేస్టేషన్‌లో రహదారిలో నివాసం ఉంటున్న పూల ఖాజా మట్టి మిద్దె శుక్రవారం తెల్లవారుజామున కూలింది. అయితే ఇంటి ముందు వరండాల్లో ఖాజాతోపాటు భార్య షబానా, ఇద్దరు పిల్లలు నిద్రిస్తుండటంతో ప్రాణాపాయం తప్పింది. తమకు ప్రభుత్వం వ్యక్తిగత గృహం మంజూరు చేసి ఆదుకోవాలని బాధితులు కోరారు.



తుంగభద్రలో చేరిన వరదనీరు

తుంగభద్రకు జలకళ

సి.బెళగల్: కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు తుంగభద్ర నది జలకళను సంతరించుకుంది. జిల్లాలోని పడమటి ప్రాంతాలతోపాటు నది పరివాహ గ్రామాల్లో రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలతో శుక్రవారం నదికి పెద్ద ఎత్తున వరద నీరు వచ్చింది. నదీతీర గ్రామాల్లో తాగు, సాగు నీటి సమస్యలు తీరాయని ఆయా గ్రామాల ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేశారు. పంటల సాగుకు రైతులు పొలాలను సిద్ధం చేసుకుంటున్నారు.

టీడీపీ దాడులపై ఆందోళనతో ఎంపీటీసీ సభ్యుడి మృతి



మృతుడుపెద్ద పెద్దయ్య (ఫైల్)

ఆదోని రూరల్: సార్వత్రిక ఎన్నికల ఫలితాల అనంతరం వైఎస్సార్‌సీపీ శ్రేణులపై టీడీపీ కార్యకర్తల దాడులతో ఆందోళనకు గురై గుండెపోటుతో ఎంపీటీసీ సభ్యుడు పెద్ద పెద్దయ్య (70) మృతి చెందారు. రెండు రోజుల క్రితం మండలంలోని అలసందగుత్తి గ్రామంలో టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీ శ్రేణుల ఇళ్లలోకి వెళ్లి మూకుమ్మడిగా దాడులకు పాల్పడ్డారు. ఈ దాడిలో పలువురు గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. దీంతో అలసందగుత్తికి చెందిన బసరకోడు ఎంపీటీసీ సభ్యుడు ఎం.పెద్ద పెద్దయ్య కుమిలిపోయారు. టీడీపీ నాయకుల అరాచకాలను భరించలేక ఇంట్లోనే బిక్కుబిక్కుమంటూ దిగాలుగా ఉన్నాడు. శుక్రవారం గుండెపోటుకు గురై మృతిచెందారు. కుటుంబ పెద్ద మృతిచెందడంతో భార్య ఈరమ్మ, సభ్యులు బోరున విలపించారు. పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

నందవరంలో మోస్తరు వర్షం



గంగవరంలో కురుస్తున్న వర్షం

నందవరం: మండలంలో గత మూడు రోజుల నుంచి వానలు కురుస్తున్నాయి. శుక్రవారం మండలంలోని గంగవరం, నదికైరవాడి, పెద్దకొత్తిలి, పూలచింత తదితర గ్రామాల్లో మధ్యాహ్నం 3 గంటల నుంచి 6 గంటల వరకు మోస్తరుగా వర్షం కురిసింది. అలాగే 5వ తేదీ పేట, మిట్టసోమపురం, కనకవీడు, నందవరం తదితర గ్రామాల్లో వానలు కురిశాయి. మోస్తరుగా వానలు కురవడంతో రైతన్నలు పంటల సాగులో బిజీబిజీగా ఉన్నారు. నైరుతి రుతుపవనాల ప్రభావంతో వానలు కురవడంతో ముందుగా సాగు చేసిన పంటలు ఈ వర్షానికి కళకళలాడుతున్నాయి. వాగులు, వంకలు, చెరువులు జలకళను సంతరించుకున్నాయి. ముందుగా సాగు చేసిన పంటలకు వానలు జీవం పోశాయని, అలాగే ప్రస్తుతం పత్తి విత్తుకు అనుకూలంగా మారిందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పత్తి విత్తుకు కూలీలకు గిరాకీ పెరిగింది. చుట్టుపక్కల గ్రామాల నుంచి కూలీలు వచ్చి పత్తి విత్తనాలు నాటుతున్నారు.

దర్గాలో టీడీపీ నేతల ప్రార్థనలు



దర్గాలో ఫాతెహాలు నిర్వహిస్తున్న దృశ్యం

కౌతాళం: రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతో ఆ పార్టీ నాయకులు శుక్రవారం స్థానిక ఖాదర్‌లింగ స్వామి దర్గాలో ప్రత్యేక ఫాతెహాలు చేపట్టి 101 టెంకాలను సమర్పించారు. ముందుగా స్వామి సన్నిధిలో ఫాతెహాలను నిర్వహించారు. దర్గా ధర్మకర్త సయ్యద్ మున్నపాషా వారికి స్వాగతం పలికి దర్గాలో ప్రత్యేక ఫాతెహాలు, ప్రార్థనలు జరిపించారు. అనంతరం దర్గా ముఖద్వారం వద్ద కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు సురేష్‌నాయుడు, ఉరుకుంద ట్రస్టుబోర్డు మాజీ చైర్మన్ చెన్నబసప్పధని, వెంకటపతిరాజులు మాట్లాడుతూ.. ఖాదర్‌లింగస్వామి ఆశీస్సులతో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ తిరుగులేని విజయం సాధించిందన్నారు. టీడీపీ నాయకులు రహిమాన్, నీలకంఠరెడ్డి, రాజనంద్, రాజబాబు, సిద్ధూ, తదితరులు పాల్గొన్నారు.

పొలం తగాదాలో ఇద్దరికి గాయాలు



గాయపడిన పెద్ద తిక్కన్న

ఆదోని అర్బన్: పట్టణశివారు భరత్‌నగర్ కాలనీలో శుక్రవారం పొలం విషయంలో అన్నదమ్ములు ఘర్షణ పడి గాయాలపాలయ్యారు. బాధితుడు పెద్ద తిక్కన్న తెలిపిన వివరాలు.. తనకు వచ్చిన వాటా భూమిని అమ్ముకున్నందుకు తమ్ముడు కందనాతయ్య కక్షగట్టాడన్నారు. శుక్రవారం పొలంలో పనిచేస్తున్న తనపై తమ్ముడు, అతని కుమారులు ఐదుగురు కలిసి దాడి చేశారని వాపోయారు. బంధువులు వెంటనే ఆదోని ఏరియా ఆస్పత్రికి తరలించారన్నారు. ఈ మేరకు కందనాతయ్య కూడా పొలంలో పని చేస్తుండగా తనపై పెద్ద తిక్కన్న దాడి చేశారని తెలిపాడు. ఇరువురు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బీజేపీ నాయకుల సంబరాలు



ఆదోనిలో సంబరాలు జరుపుకుంటున్న బీజేపీ నాయకులు

ఆదోని అర్బన్: దేశవ్యాప్తంగా ప్రజలు ఎన్‌డీఏ కూటమిని ఆదరించి మూడోసారి గెలిపించడంతో పట్టణంలోని బీజేపీ నాయకులు శుక్రవారం సంబరాలు జరుపుకున్నారు. స్థానిక పార్టీ కార్యాలయం వద్ద పట్టణాధ్యక్షుడు సాయి కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు విట్టా రమేష్, అసెంబ్లీ కో-కన్వీనర్ నాగరాజుగౌడ్ తదితరులు బాణసంచా పేల్చుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 9వ తేదీన నరేంద్రమోదీ మూడోసారి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారని తెలిపారు. మోదీ దేశాన్ని అభివృద్ధి దిశగా నడిపించడంతో దేశప్రజలు మరోసారి బీజేపీకి అవకాశం ఇచ్చారన్నారు. అంతేగాకుండా పట్టణ ప్రజలు బీజేపీ ఎమ్మెల్యే పార్థసారథిని గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆ పార్టీ నాయకులు మలేకర్ శ్రీనివాసులు, శ్రీనివాస ఆచారి, అంజయ్, నాగార్జున, విజయ్‌కృష్ణ, రమాకాంత్, జితేంద్ర, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువులనే వాడాలి

హాలహర్వి: ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు రైతులు పంటలను సాగు చేస్తున్నారని, రైతులు సేంద్రియ, కృత్రిమ ఎరువులను వాడాలని ఏఓ శివశంకర్ సూచించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన స్థానిక కార్యాలయంలో మాట్లాడుతూ.. రసాయన ఎరువులకు బదులు సేంద్రియ ఎరువులను వాడితే నేల సారవంతం పెరుగుతుందన్నారు. అధిక ధరలకు రసాయన ఎరువులు కొనుగోలు చేసి పెట్టుబడి ఖర్చులు పెంచుకోవద్దని సూచించారు. రైతులకు వ్యవసాయ సిబ్బంది అందుబాటులో ఉంటారని, వారి సలహాలు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ప్రతిరైతు పంటసాగుకు ముందు విత్తనశుద్ధి చేసుకోవాలన్నారు.

అలసందగుత్తిలో పోలీస్ పికెట్

- ఘర్షణకు పాల్పడిన ఇరువర్గాల వారిపై కేసు నమోదు

ఆదోని రూరల్: మండలంలోని అలసందగుత్తి గ్రామంలో ఈ నెల 5వ తేదీన టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీ శ్రేణులపై దాడులు చేసిన ఘటనలో ఇరువర్గాల వారిపై కేసులు నమోదయ్యాయి. కేసు వివరాలను తాలూకా పోలీస్‌స్టేషన్ ఎస్ఐ ఎర్రిస్వామి శుక్రవారం విలేకరులకు తెలిపారు. టీడీపీకి చెందిన పూజారి వెంకటేష్, పులికొండ కేశవ్‌తో పాటు మరో 11 మందిపై కేసు నమోదు చేశామన్నారు. అలాగే వైఎస్సార్‌సీపీకి చెందిన ఎ.బి.సోమలింగప్ప, ఈరన్నతో పాటు మరో 8 మందిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గ్రామంలో అల్లర్లు, గొడవలు జరగకుండా డీఎస్పీ శివనారాయణ స్వామి ఆదేశాల మేరకు పోలీసు పికెట్ ఏర్పాటు చేశామన్నారు. ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో అలజడులు, గొడవలు సృష్టిస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తేలేదని ఎస్ఐ హెచ్చరించారు.

రాకపోకలకు అంతరాయం



నదికైరవాడి వద్ద పొంగి ప్రవహిస్తున్న వరద నీరు

నందవరం: రెండురోజులుగా తెరపినిచ్చి కురుస్తున్న వానలతో మండలంలో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాలు, పంట పొలాలు జలమయమయ్యాయి. భారీ వానలకు రోడ్లపై వర్షపు నీరు పారడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పండింది. మండలంలోని నదికైరవాడి, గంగవరం, జొహరాపురం, ఇబ్రహీంపురం, పెద్దకొత్తిలి, చిన్నకొత్తిలి, నాగలదిన్నె, గురజాల, రాయచోటి తదితర గ్రామాలలో భారీ వర్షం కురిసింది. నదికైరవాడి వద్ద వాగు పొంగి వంతెనపై నీరు ప్రవహించడంతో మంత్రాలయం మీదుగా వెళ్లే వాహనాలకు ఒక గంట పాటు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. నది తీర ప్రాంతాలతో పాటు పేట, మిట్టసోమపురం, కనకవీడు తదితర గ్రామాల్లో పంట పొలాల్లో నీరు చేరింది. ఆశాజనకంగా వర్షాలు కురుస్తుండడంతో, పంటల సాగుకు అనుకులంగా మారిందని రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.





ప్యాలకుర్తి ఆర్బీకేలో వేరుశనగ విత్తనాలను పరిశీలిస్తున్న ఏఓ, రైతులతో మాట్లాడుతున్న ఏఓ

నకిలీ విత్తనాలతో జాగ్రత్త

కోడుమూరు రూరల్: రైతులు నకిలీ విత్తనాలను కొనుగోలు చేసి మోసపోకుండా నాణ్యమైన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేసి పంటలను సాగు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి రవి ప్రకాష్ రైతులకు సూచించారు. శుక్రవారం మండలంలోని ప్యాలకుర్తి రైతు భరోసా కేంద్రాలను ఏఓ తనిఖీ చేశారు. రైతులకు పంపిణీ చేస్తున్న వేరుశనగ విత్తనాలను పరిశీలించారు. ఖరీఫ్‌లో సాగు చేసే పంటలపై చర్చించారు. ప్రతి రైతు వ్యవసాయ శాఖ అనుమతి ఉన్న దుకాణాల్లో మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని తెలిపారు. విత్తన కొనుగోలు సమయంలో తప్పక రశీదు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా లూజు విత్తనాలు అమ్ముతుంటే వ్యవసాయాధికారులకు సమాచారమివ్వాలన్నారు. వర్షాలు పడుతున్న వేళ భూములను పంటల సాగుకు అనుకూలంగా తయారు చేసుకోవడంతో పాటు అదనులోనే విత్తనాలను విత్తుకోవాలని ఏఓ సూచించారు.

శ్రీ మహాయోగి లక్ష్మమ్మ కో ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్

నం.72, పూల బజార్, ఆదోని. ఫోన్: 08512-252922, 253838

ఇందుమూలంగా యావన్మంది ప్రజలకు తెలియజేయడమేమనగా శ్రీ మహాయోగి లక్ష్మమ్మ బ్యాంక్ లి.. పూల బజార్, ఆదోనిలో బంగారు నగలు తాకట్టుపెట్టి రుణం పొందిన ప్రతి ఖాతాదారులు గడువు మీరిన పలుమార్లు కోరినను తిరిగి చెల్లించనందున దిగువ కనబరచిన షెడ్యూల్ ప్రకారం తేది: 25-06-2024 మంగళవారం ఉదయం 10.15 నిమిషాలకు మా శాఖ ఆవరణలో బహిరంగంగా వేలం వేయబడును.

బంగారు నగల వేలం ప్రకటన

క్ర. సం.	బ్యాంక్ అకౌంట్ నం.	పేరు మరియు చిరునామా	Gross Weight	Net Weight
1	200230161230108	నగడాల్ల పరమేశ్వరరెడ్డి తండ్రి శంకర్ రెడ్డి, ఇ.నెం. 1-101 బీసీ కాలని, పెసలబండ గ్రా, ఆదోని మం.	5.900	4.600
2	200230161231591	బోయ శేషమ్మ భర్త ఉలిశప్ప, ఇ.నెం.1/71, బోగాలగట్టు, విరుపాపురం గ్రా, హొలహర్వి మం.	11.600	9.000
3	200230161232228	కురువ పరమేష్ తండ్రి కురువ ఈరన్న, ఇ.నెం. 16/643, పర్వతాపురం గ్రా, ఆదోని మం.	15.000	12.000
4	200230161233721	పద్మశాలి రాఘవేంద్ర, పద్మశాలి సిద్దప్ప, ఇ.నెం. 1-47, బీసీ కాలని, మద్ది లింగదహళ్లి, ఇంగళదహాల్, హోళగుంద.	6.200	5.000
5	200230161234844	మాల శ్రీనివాసులు తండ్రి మాల వెంకటరాముడు, ఇ.నెం. 4/99బి, అగ్రహారం గ్రా, గోనెగండ్ల మం.	19.300	12.200
6	200230161234984	పింజరి వస్నూరు సాబ్ తండ్రి పింజరి అనసప్ప, ఇ.నెం. 3-34, పింజరి కాలని, ఇంగళదహాల్ గ్రా, హోళగుంద మం.	6.700	5.000
7	200230161235092	వడ్డె గోవిందు తండ్రి వి.హనుమన్న, ఇ.నెం. 4-178 బీసీ కాలని, చిగేలి గ్రా.	11.600	9.000
8	200230161235311	దలవి గోవింద తండ్రి రవి, ఇ.నెం. 5-64 మాచనూరు గ్రా, హొలహర్వి మం.	15.500	12.500
9	200230161235786	మాదిగ నరసన్న తండ్రి మిట్టెప్ప, ఇ.నెం. 1-169, బసరకోడు గ్రా, ఆదోని	6.200	5.000
10	200230161238178	వడ్డె ఉలిగయ్య తండ్రి ఈరన్న, ఇ.నెం. 4-123, సాతనూరు గ్రా, కోసిగి మం.	20.800	14.300
11	200230161238574	ఉలవ ముద్దు రంగన్న తండ్రి యు.పెద్ద రంగన్న, ఇ.నెం. 4-1-409, బీసీ కాలని, ములుగుందం గ్రా.	27.900	21.000
12	200230161239293	ఉప్పర రంగస్వామి తండ్రి అంజనేయులు, ఇ.నెం.5-52, రామదుర్గం గ్రా, చిప్పగిరి మం.	4.500	3.300
13	200230161239743	మాల ఈరేష్ తండ్రి మాల సత్యప్ప, ఇ.నెం. 2-83, హెబ్బటం గ్రా, హోళగుంద మం.	12.000	9.400
14	200230161240066	బుగెని శివరాజు తండ్రి వీరేష్, ఇ.నెం. 3-271-బి, ఖానమ్మ గడ్డ, కోసిగి గ్రా, మం.	26.500	18.000
15	200230161240176	ఉరుకుంద తండ్రి పరిశన్న, ఇ.నెం. 1-31, పుటకలమర్రి గ్రా, ముత్తుకూరు మం.	11.600	9.000
16	200230161241473	వడ్డె జమదగ్ని తండ్రి నూనెప్ప, ఇ.నెం. 1-53-1, నారాయణపురం గ్రా	32.500	25.900
17	200230161241569	నద్దుల చిన్న శేకన్న తండ్రి తిక్కప్ప, ఇ.నెం. 1-99, మునసహళ్లి గ్రా, ఆలూరు మం.	14.200	9.000
18	200230161242091	తెలుగు శ్రీనివాసులు తండ్రి టి.నరసింహులు, ఇ.నెం. 6-177, మసీదుపురం గ్రా, ఎమ్మిగనూరు	11.600	10.800
19	200230161242153	టిజి.పవన్ కుమార్ తండ్రి టి.జి.సాయినాథ్, ఇ.నెం.20-66-ఎ రెడ్డి కళ్యాణ మండపం ఎదురుగా, ఆదోని	67.100	22.100
20	200230161242236	మాల పాదేవప్ప, తండ్రి హనుమంతప్ప ఇ.నెం. 2-149, మాలపల్లి గ్రా, మంత్రాలయం మం.	13.800	9.000
21	200230161242971	పులి కరుణాకర్ తండ్రి హనుమంతప్ప, ఇ.నెం. 6-77, ఎస్సీ కాలని, జొహరాపురం గ్రా, ఆస్పరి మం.	18.500	14.600
22	200230161243316	నక్రాల రంగనాయకులు తండ్రి అయ్యప్ప, ఇ.నెం. 1-112, భీరప్ప దేవాలయం, వల్లెపాడు గ్రా, కోసిగి మం.	19.900	16.300
23	200230161243823	హానీసప్ప తండ్రి నరసప్ప, ఇ.నెం. 51, ఈశ్వర దేవాలయం దగ్గర, నాదంగ గ్రా, సిరుగుప్ప	22.100	11.00
24	200230161244223	హానీని తండ్రి మహదేవ, ఇ.నెం.1, స్కూల్ దగ్గర, అగసనూరు గ్రా, సిరుగుప్ప, బళ్లారి	35.900	29.500
25	200230161245167	నిమ్మకాయల మల్లేష్ తండ్రి వీరా రెడ్డి, ఇ.నెం. 4-55, బీసీ కాలని, హగరూరు గ్రా, మంత్రాలయం	11.400	9.200
26	200230161245384	మజ్జిగ వెంకన్న తండ్రి రామయ్య, ఇ.నెం. 2 అర్లబండ గ్రా, కోసిగి మం.	14.800	10.000
27	200230161245402	బురుదింటి సాలువప్ప తండ్రి బి.యల్లప్ప, ఇ.నెం. 2-19, మరకట్టు గ్రా, ఆలూరు మం.	10.100	7.700
28	200230161245706	హనుమేష్ చిగటి తండ్రి సి.మహేష్, ఇ.నెం. 2-227, న్యూ బిడ్డి కాలని, హోళగుంద గ్రా.	66.900	50.800
29	200230161246229	సయ్యద్ తాహెర్ ఖాద్రి తండ్రి సయ్యద్ మహమ్మద్ ఖాద్రి ఇ.నెం. 4-173, హగరూరు గ్రా, మంత్రాలయం మం.	17.600	14.000
30	200230161246361	కోతి రంగమ్మ భర్త సత్రప్ప, ఇ.నెం. 16-649, పర్వతాపురం గ్రా, ఆదోని.	15.700	9.000
31	200230161246428	యెదురింటి రామక్రిష్ణ తండ్రి యెదురింటి వెంకటరాముడు, ఇ.నెం. 3-215, యస్‌సీకాలని, బైరుప్పల గ్రా, ఆస్పరి మం.	11.600	9.000
32	200230161246583	పి.చిన్న దస్తగిరి తండ్రి పి.కరిన్న, ఇ.నెం. 5-488ఎ, బీసీ కాలని, ములుగుందం గ్రా, ఆస్పరి మం.	21.900	17.200
33	200230161246657	దాసరి సువర్ణ తండ్రి డి.క్రిష్ణ మూర్తి, ఇ.నెం. 1-241, బీసీ కాలని, దొడ్డినగేరి గ్రా, ఆదోని, కర్నూలు, ఏపీ.	17.700	14.000
34	200230161249306	ఈడిగ పెద్ద తిక్కన్న తండ్రి గొల్లయ్య, ఇ.నెం. 1-54, జల్లేశల్లు గ్రా, ఆదోని.	12.700	9.000

షరతులు, నిబంధనలు: 1.ఈ ఖాతాదారులలో ఎవరికైనా బ్యాంక్ వారు పంపిన నోటీసులు ఏ కారణం చేతనైనా అందని యెడల, నోటీసులు తిరిగివచ్చిన యెడల వారికి కూడా ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించవలెను.2. ఖాతాదారుల్లో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ క్రింద ప్రకటన పూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించవలెను.3. వేలం నందు పాల్గొనదలచిన వారు తేది:25-06-2024 మంగళవారం ఉదయం 10.15గంటల లోపు రూ.10,000 ధరావత్తు చెల్లించిన తర్వాత ఐడీ ప్రూఫ్ ఇచ్చి నంబర్ రిజిష్ట్రేషన్ చేసుకోవాలి. ధరావత్తు చెల్లించి రిజిష్టర్ చేసుకున్న వ్యక్తిని మాత్రమే వేలం వేయు హాల్‌లోకి అనుమతించబడును.4. హెచ్చు పాటదారుడు మొత్తం పాట సొమ్మును అదే రోజు చెల్లించి వస్తువులను పొందవలెను. లేనియెడల ధరావత్తు కోల్పోయెదరు.5. నగల బరువుకు, నాణ్యతకు బ్యాంక్ వారి పూచీ ఏమీ లేదు.6. వేలం ద్వారా వచ్చిన సొమ్ము బాకీ మొత్తానికి సరిపోని యెడల చట్టరీత్యా చర్యలు తీసుకొని మిగిలిన బాకీ మొత్తాన్ని రాబట్టుకొనబడును. 7. ఇందలి ఖాతాదారులకు ఎవరైనా మిగతా అప్పులు ఉన్నలో మిగిలిన సొమ్ము ఆ ఖాతాకు సర్దుబాటు చేయబడును.8. ఈ ప్రకటనకు అయ్యే ఖర్చు పైన తెలిపిన ఖాతాదారుల నుంచి వసూలు చేయబడును. **గమనిక:** ఏ విధమైన కారణము చూపకనే వేలం షరతులు మార్చుటకు గాని, వేలం వాయిదా వేయుటకు గాని, రద్దు చేయుటకు గాని బ్యాంక్ వారికి అధికారము కలదు.

తేది: 07-06-2024, స్థలం: ఆదోని   సం/- సీఈఓ, శ్రీ మహాయోగి లక్ష్మమ్మ కో-ఆపరేటివ్ బ్యాంక్ లి॥, ఆదోని